రె.క.సంఖ్య.250/2010/ఎ3(పం)

జిల్లా పంచాయితీ అధికారి వారి కార్యాలయము.
అనంతపురము. తేది: 06.05.2010.

# సర్క్యులర్

**విషయము:-** వ్యక్తిగత మరుగుదొడ్లు - అనంతపురం జిల్లానందు వివిధ గ్రామ పంచాయితీలలో సామూహిక మరుగుదొడ్లు తొలగింపు సమయములో - వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుటకుగాను రాబడిన జాబితాలను - సంబధిత గ్రామ పంచాయితీలు అనుమతి ఉత్తర్వులు మంజూరు చేయునపుడు పాటించాల్సిన నియమాలపై సూచనలు జారి.

**సూచిక:-** శ్రీ జిల్లా కలెక్టరు. మరియు చైర్మన్ డి.డబ్ల్యూ.యస్. ఇ. అనంతపురం వారి ఉత్తర్వులు రె.క.నెం. ATP/DWSC/AEE/ISL/2010. తేది: 03.05.10.

***

పై సూచికనందు శ్రీ జిల్లా కలెక్టరు. మరియు చైర్మన్ డి.డబ్ల్యూ.యస్.ఇ. అనంతపురం వారు అనంతపురం జిల్లానందు మిగిలియున్న సామూహిక డ్రై మరుగుదొడ్లు నిర్మూలించు ప్రక్రియలో వాటిని వినియోగించుచున్న వారికి వ్యక్తిగత మరుగుదొడ్లను (ఒక్కొక్కటి రూ.2750/- లు మరియు లబ్దిదారుని వాటా రూ.300/-లు) మంజూరు చేయుచూ. మంజూరు మరియు నిర్మాణములు చేయునపుడు సంబంధిత గ్రామ పంచాయితీలు ఈ క్రింద విధమైన జాగ్రత్తలు పాటించుటకుగాను ఆదేశాలు జారీచేసియున్నారు.

- సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శి ఈ కార్యాలయమునకు అందజేసిన వ్యక్తిగత మరుగుదొడ్లు కావలసిన లబ్దిదారులకు మాత్రమే మంజూరుచేయవలెను. ఇతరులకు మంజూరు చేయరాదు. మంజూరు చేసిన వారికి డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా చేయవలెను.
- గ్రామ పంచాయితీలు వ్యక్తిగత మరుగుదొడ్ల అనుమతి ఉత్తర్వులను లబ్దిదారుల వారిగా మాత్రమే మంజూరుచేయవలయును.
- మంజూరు చేయు సమయమందు లబ్దిదారుల పేర్లు డూప్లికేషన్ కాకుండా ప్రతి కుటుంబానికి ఒకరికి మాత్రమే మంజూరు చేయుటకు జాగ్రత్తలు తీసుకొనవలెను.
- వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రారంబించునపుడు. నిర్మాణములు చేయునపుడు మరియు పూర్తి అయినప్పుడు తప్పనిసరిగా ఫోటోలు తీసుకొనుటకు చర్యలు తీసుకొనవలెను. లేని యెడల వారికి మంజూరైన మొత్తం చెల్లించబడదు.
- మంజూరు చేసిన లబ్దిదారుల వివరములు మరియు మరుగుదొడ్లు ప్రోగ్రెస్ నివేదికను మరియు పూర్తి అయిన వాటి వివరములు ప్రతివారము మండల స్థాయినందు జరుగు సమన్వయ కమిటీ సమావేశమునందు తెలియజేయవలెను.
- గ్రామ పంచాయితీ తప్పనిసరిగా పరిపాలనా ఆమోదము. ఫోటోలు. మెజర్‌మెంట్ వాల్యూయేషన్ సర్టిఫికెట్. నాన్-డ్రాయల్ సర్టిఫికెట్ మొదలగు వాటిని (సమన్వయ కమిటీ సమావేశములో తెలిపిన వాటితో సరిగా వుండవలెను) లబ్దిదారుని వారిగా ఒక డాక్యుమెంట్ రూపమునందు. అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్.డబ్ల్యూ.యస్) వారి ద్వారా సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి సదరు మొత్తములను మంజూరుచేయుటకుగాను అందజేయవలెను.
- లబ్దిదారుల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణము పూర్తి చేసిన తరువాత అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్.డబ్ల్యూ.యస్) వారి నుండి నాన్‌డ్రాయల్ సర్టిఫికెట్ తీసుకొని గ్రామసభ నిర్వహించి చెక్కుల ద్వారా మొత్తములను లబ్దిదారులకు అందజేయవలెను.
- వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయునపుడు మరియు నిర్మాణములు వివిధ దశలలో వున్నప్పుడు వాటిని వ్యక్తిగతంగా సంబంధిత పంచాయితీ కార్యదర్శి మరియు విస్తరణాధికారి (పం.రా మరియు గ్రా.అ) వారు తనిఖీ చేసి ధృవీకరించిన తరువాతనే చెక్కులు పంపిణీ చేయవలెను.
- జిల్లా పంచాయితీ అధికారి వారు ప్రతి సోమవారం జరుగు జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశమునందు ప్రగతి నివేదికలను తెలియజేయవలసియున్నందున సంబంధిత విస్తరణాధికారులు (పం.రా మరియు గ్రా.అ) మరియు డివిజినల్ పంచాయితీ అధికారులు వ్యక్తిగత మరుగుదొడ్ల విషయమై నివేదికలను ప్రతి వారాంతమున జిల్లా పంచాయితీ అధికారి వారి కార్యాలయమునకు అందజేయవలయును.

- వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరుచేయునపుడు, ఇంతకు ముందే నిర్మించుకున్న పాత మరుగుదొడ్లకు మరియు ఉత్తర్వులు మంజూరుకాకనే నిర్మాణములు చేసిన వాటికి చెక్కులు మంజూరు చేసిన యెడల ఇతర ఏవిధమైన అవకతవకలకు పాల్పడిన సంబంధిత పంచాయితీ కార్యదర్శి వారే పూర్తిగా బాధ్యత వహించెదరు.
- సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తెలియజేయడమేమనగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రక్రియలో పై తెలిపిన ఆదేశాలు పాటించకుండా నియమములు అతిక్రమించిన పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు శ్రీ జిల్లా కలెక్టరు, అనంతపురం వారి ఆదేశాల మేరకు సామూహిక డ్రై మరుగుదొడ్లు తొలగించి వాటి ఫోటోలతో సహా నివేదికలను ఈ కార్యాలయమునకు అందజేయవలసినదిగా సంబంధిత పంచాయితీ కార్యదర్శుల వారిని ఆదేశించడమైనది.

కావున సంబంధిత పంచాయితీ కార్యదర్శి మరియు విస్తరణాధికారులు (పం.రా మరియు గ్రా.అ) వ్యక్తిగత మరుగదొడ్లు మంజూరుచేయునపుడు మరియు నిర్మాణములు చేయునపుడు తప్పకుండా పై తెలిపిన సూచనలను పాటించవలసినదిగా ఆదేశిస్తూ ఎలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన మరియు అవకతవకలకు పాల్పడిన యెడల సంబంధితులపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

డివిజినల్ పంచాయితీ అధికారులు అనంతపురం మరియు ధర్మవరం వారికి తెలియజేయడమేమనగా వ్యక్తిగత మరుగదొడ్లు మంజూరుచేయునపుడు మరియు నిర్మాణములు చేయునపుడు ప్రతి గ్రామ పంచాయితీని తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు సంబంధిత వివరముల రిమార్కులను జిల్లా పంచాయితీ అధికారి వారి కార్యాలయమునకు తెలియజేయవలయును.

**జత:-** మంజూరు ఉత్తర్వులు.

సం/- బి.విజయకుమార్,
జిల్లా పంచాయితీ అధికారి,
అనంతపురము.

డివిజినల్ పంచాయితీ అధికారులు అనంతపురం / ధర్మవరం వారికి.
సంబంధిత మండల ప్రత్యేక అధికారుల వారికి.
సంబంధిత మండల పరిషత్ అధ్యక్షుల వారికి.
సంబంధిత జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల వారికి.
మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బుక్కరాయసముద్రం/నార్పల/ అనంతపురం రూరల్ / బత్తలపల్లి/పామిడి/ కూడేరు/ గుత్తి/ గార్లదిన్నె/ విడపనకల్లు/ వజ్రకరూరు/ శింగనమల/పెద్దవడుగూరు/ పుట్లూరు/తాడిపత్రి/ఉరవకొండ వారికి.
సంబంధిత విస్తరణాధికారులు (పం.రా మరియు గ్రా.అ) వారికి.
సంబంధిత పంచాయితీ కార్యదర్శులకు సంబంధిత విస్తరణాధికారులు (పం.రా మరియు గ్రా.అ) వారి ద్వారా.
నకలు సంబంధిత మండల అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.యస్ వారికి.
నకలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.యస్ అనంతపురము-I, అనంతపురము-II, ఉరవకొండ,తాడిపత్రి,గుత్తి,ధర్మవరము వారికి.
నకలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.యస్ అనంతపురము/ధర్మవరము వారికి.
నకలు సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.యస్, అనంతపురం వారికి.
శ్రీ జిల్లా కలెక్టరు, అనంతపురం వారికి సమాచార నిమిత్తం.

// ని.ప్ర.ఉ. //

పరిపాలన అధికారి 9/5